


# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక




సంపుటి: 01 సంచిక : 264. ఎడిటర్ : సింగిడి అమృత్ తెలంగాణ మంగళవారం.08.07.2025 పేజీలు:4, వెల:రూ.1.00

# డిగ్రీ కాలేజీలు వెలవెల..

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో డిగ్రీ కోర్సుల్లో చేరేందుకు ఎక్కువ మంది విద్యార్థులు ఆసక్తిని కనబరచడం లేదు. ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులైన విద్యార్థుల్లో ఎక్కువ మంది ఇంజినీరింగ్, మెడిసిన్ కోర్సుల్లో చేరడానికే ఇష్టపడుతున్నారు. దీంతో డిగ్రీ కాలేజీలు వెలవెలబోతున్నాయి. 2025–26 విద్యాసంవత్సరంలో రాష్ట్రంలో 957 డిగ్రీ కాలేజీలున్నాయి. వాటిలో 4,36,947 సీట్లున్నాయి. ఇప్పటి వరకు కేవలం 1,41,590 సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయి. అంటే 32.40 శాతం సీట్లలో విద్యార్థులు చేరారు. డిగ్రీ కాలేజీల్లో ఇంకా 2,95,357 (67.60 శాతం) సీట్లు మిగిలాయి. డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) పరిధిలో 820 కాలేజీలున్నాయి. వాటిలో 3,76,596 సీట్లు అందుబాటులో ఉన్నాయి. దోస్త్ మూడో విడత ప్రవేశాలు పూర్తయ్యే నాటికి 1,20,712 సీట్లు భర్తీ అయ్యాయి. అంటే 32.02 శాతం సీట్లలో మాత్రమే విద్యార్థులు చేరారు. ఇంకా 2,56,244 (67.98 శాతం) సీట్లు మిగిలే ఉన్నాయి. ఇంటర్మీడియెట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదలైనా డిగ్రీ కాలేజీల్లో చేరేందుకు విద్యార్థులు ముందుకు రావడం లేదు. అయితే ఎప్‌సెట్ ఇంజినీరింగ్, బైపీసీ విద్యార్థులకు ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలు పూర్తయ్యాక సీట్లు రాని విద్యార్థులు డిగ్రీ కోర్సుల్లో చేరే అవకాశమున్నది. అప్పుడు ప్రవేశాల సంఖ్య కొంత మేరకు పెరగనుంది. రాష్ట్రంలో ఒక ప్రభుత్వ, 63 ప్రయివేటు కాలేజీలు కలిపి మొత్తం 64 డిగ్రీ కాలేజీల్లో ఇప్పటి వరకు ఒక్క విద్యార్థి కూడా చేరలేదు. ఆ కాలేజీల్లో 20,260 సీట్లున్నాయి. అత్యధికంగా కాకతీయ విశ్వవిద్యాలయం (కేయూ) పరిధిలో 22 కాలేజీలు ఉంటే, అత్యల్పంగా శాతవాహన విశ్వవిద్యాలయం (ఎస్‌యూ) పరిధిలో కేవలం మూడు కాలేజీలే ఉన్నాయి.

**డిగ్రీ గురుకులాలకూ ఆదరణ కరువు**

రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నడుస్తున్న డిగ్రీ గురుకుల కాలేజీలకు మంచి గుర్తింపు ఉన్నది. అయితే వాటిలోనూ చేరడానికి విద్యార్థులు చేరడానికి ఆసక్తి చూపడం లేదు. రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కాలేజీలు 28, గిరిజన గురుకుల డిగ్రీ కాలేజీలు 22, బీసీ గురుకుల డిగ్రీ కాలేజీలు 29 కలిపి మొత్తం 79 కాలేజీల్లో 23,354 సీట్లున్నాయి. ఇప్పటి వరకు 9,176 మంది విద్యార్థులు మాత్రమే ప్రవేశం పొందారు. అంటే 39.29 శాతం మంది చేరారు. డిగ్రీ గురుకుల కాలేజీల్లో ఇంకా 14,178 (60.71 శాతం) సీట్లు ఖాళీగా ఉన్నాయి. దీంతో ప్రభుత్వ, ప్రయివేటు డిగ్రీ కాలేజీలతోపాటు గురుకుల డిగ్రీ కాలేజీలకూ ఆదరణ కరువైందని ఈ గణాంకాలను బట్టి తెలుస్తున్నది.

**దోస్త్ పరిధిలో లేని కాలేజీల్లోనూ చేరడం లేదు**

రాష్ట్రంలో దోస్త్ పరిధిలో లేకుండా కోర్టు ఆదేశాలతో 58 కాలేజీలు నడుస్తున్నాయి. అయితే వాటిలో నాణ్యమైన విద్య అందుతుందనీ, ఎక్కువ మంది విద్యార్థులు చేరతారన్న అభిప్రాయమున్నది. కానీ ఆ కాలేజీ పరిస్థితి కూడా అధ్వాన్నంగా మారింది. 58




కాలేజీల్లో 36,637 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇప్పటి వరకు 11,702 మంది విద్యార్థులు ప్రవేశం పొందారు. అంటే 31.94 శాతం సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయి. ఇంకా 24,935 (68.06 శాతం) సీట్లు ఖాళీగా ఉన్నాయి.

**డిగ్రీలో బీకాం కోర్సుకే డిమాండ్**


ఇంజినీరింగ్‌లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్‌ఈ) కోర్సుకు, డిగ్రీలో బీకాం కోర్సుకు డిమాండ్ ఉన్నది. ప్రస్తుత విద్యాసంవత్సరంలో డిగ్రీలో 1,41,590 మంది ప్రవేశాలు పొందారు. బీకాం కోర్సులో 1,51,839 సీట్లుంటే, 54,771 (36.07 శాతం) మంది విద్యార్థులు చేరారు. ఆ తర్వాత బీఎస్సీ ఫిజికల్ సైన్స్ కోర్సులో 27,059 మంది చేరారు. బీఎస్సీ లైఫ్ సైన్సెస్ కోర్సులో 25,130 మంది ప్రవేశం పొందారు. బీఏలో 19,104 మంది చేరారు. బీబీఏలో 11,462 మంది, బీసీఏలో 3,893 మంది, డిప్లొమా కోర్సుల్లో 87 మంది, బీబీఎంలో 68 మంది, బీఎస్‌డబ్ల్యూలో 16 మంది చొప్పున ప్రవేశం పొందారు. అయిఏ బీ ఒకేషనల్ కోర్సులో ఒక్క విద్యార్థి కూడా చేరలేదు.

**డిగ్రీ ప్రవేశాలు పెరిగేలా చూస్తాం : బాలకిష్టారెడ్డి**

డిగ్రీ ప్రవేశాలు పెరిగేలా చర్యలు తీసుకుంటామని ఉన్నత విద్యామండలి చైర్మెన్, దోస్త్ కన్వీనర్ వి బాలకిష్టారెడ్డి తనను కలిసిన విలేకర్లతో చెప్పారు. విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెరుగయ్యే విధంగా చూస్తామన్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో డిగ్రీ సిలబస్‌ను మార్చామని అన్నారు. క్రెడిట్ల విధానంలోనూ మార్పులు తెచ్చామని వివరించారు. విద్యార్థులపై ఒత్తిడి లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అన్ని విశ్వవిద్యాలయాల్లో కామన్ అకడమిక్ క్యాలెండర్‌ను అమలు చేస్తామన్నారు. విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ప్రవేశాలతోపాటు పరీక్షలను సకాలంలో నిర్వహిస్తామని చెప్పారు.


# అలవికాని హామీలు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: సీఎం రేవంత్‌రెడ్డి అలవికాని హామీలతో అందలమెక్కి అబద్ధాలతో కాలం గడుపుతున్నారని ప్రజలు నిజం తెలుసుకుం టున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు తెలిపారు. సోమవారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో మెదక్ కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ ప్రజలు మళ్లీ కేసీఆర్, బీఆర్‌ఎస్ రావాలని కోరుకుంటున్నారనీ, అందరం కలిసి పని చేసి స్థానిక సంస్థల్లో జెండా ఎగురేద్దామని పిలుపునిచ్చారు. మెదక్ కలను కేసీఆర్ నిజం చేశారని గుర్తుచేశారు. కరోనా కష్టకాలంలోనూ కేసీఆర్ రైతుబంధు ఇస్తే, రేవంత్ రెడ్డి ఓట్లకు ఓట్లకు మధ్య మాత్రమే రైతుబంధు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. శ్రీశైలంలో




వరద వచ్చి 36 రోజులైనా మోటార్లు ఆన్ చేయకుండా 65 టీఎంసీలు వినియోగించుకుండా, కాళేశ్వరం నీళ్లు మెదక్ వస్తాయన్న వినిపించుకోకుండా అబద్ధాలాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోతిరెడ్డిపాడు పోతిరెడ్డిపాడు గేట్లు ఎత్తి కృష్ణ నీళ్లు తీసుకుపోతుంటే కల్వకుర్తి మోటార్లు ఆన్ చేయకుండా మోసం చేస్తున్నారని విమర్శించారు. పాలన చేతకాక మోటర్లు ఆన్‌చేసి నీళ్ళు ఇవ్వక అబద్ధాలు అని పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు.

# ఐఏఎస్‌లకు కోర్టు ధిక్కరణ నోటీసులు



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: గ్రంథాలయ శాఖలో స్వీపర్లకు పెంచిన వేతనాలు చెల్లించాలని గతంలో ఇచ్చిన ఉత్తర్వులు అమలు చేయలేదంటూ దాఖలైన కోర్టు ధిక్కరణ పిటిషన్‌లో ముగ్గురు ఐఏఎస్ అధికారులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. స్టేట్ చీఫ్ సెక్రటరీ కె.రామకష్ణరావు పాటు ఇద్దరు ఐఏఎస్‌లకు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. 24న వ్యక్తిగతంగా హాజరుకావాలని విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎన్ శ్రీధర్, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి కె.రామకృష్ణరావు (ఇప్పుడు సీఎస్) పబ్లిక్ లైబరీస్ డైరెక్టర్ ఎస్ శ్రీనివాసాచారిలను ఆదేశించింది. జీవో నంబర్ 841, 33 ప్రకారం గ్రంథాయల గ్రేడ్–3 ఉద్యోగులతో సమానంగా పార్ట్‌టైం స్వీపర్లకు వేతనాలు అందించాలని 2024, డిసెంబర్ 19న ఇచ్చిన ఆదేశాలు అమలు చేయకుండా కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారని పేర్కొంటూ స్వీపర్లు హేమలత ఇతరులు పిటిషన్ వేశారు. దీనిని జస్టిస్ నగేష్ భీమపాక విచారించి ముగ్గురు ఐఏఎస్‌లు కోర్టుకు రావాలని నోటీసులు ఇచ్చారు.

**హేచరీలతో ప్రజలకు మేలు ఏమిటి?**

వికారాబాద్ జిల్లా దరూర్ మండలం అంతరం సర్వే నంబర్ 32, 82లో హేచరీ నిర్మాణానికి ఆరు ఎకరాలు కేటాయించాలన్న వినతిపై ప్రభుత్వం నుంచి స్పందన లేదంటూ దాఖలైన పిటిషన్‌ను జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి సోమవారం విచారించారు. హేచరీ పెట్టడం వల్ల ప్రజలకు ఏమి ఉపయోగమని, ఎందుకు భూమి కేటాయించాలని పిటిషనర్‌ను ప్రశ్నించారు. ఇప్పటి వరకు జరిగిన భూపంపిణీలే సజావుగా లేవని, అనర్హులకు ఇచ్చిందని వ్యాఖ్యానించారు. కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తే ప్రభుత్వానికి పంపలేదని పిటిషనర్ చెప్పారు. ప్రభుత్వ వివరణ నిమిత్తం విచారణను ఈనెల 22కు వాయిదా వేశారు.

**ప్రభుత్వ భూమిలో నిర్మాణాలపై సర్కార్‌కు నోటీసులు**

రాజేంద్రనగర్ మండలం హైదర్‌గూడ ఉప్పర్‌పల్లిలోని రెండు ఎకరాల ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయనే పిల్‌ను హైకోర్టు సోమవారం విచారించింది. ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని, వాటిపై ప్రభుత్వం రెండు వారాల్లో రిప్లై కౌంటర్ వేయాలని ఆదేశించింది. ఉప్పర్‌పల్లిలోని 2 ఎకరాల ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను అధికారులు అడ్డుకోవడం లేదంటూ ఎర్రబోడ వీకర్ సెక్షన్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. శ్రీధర్‌రెడ్డి పిల్ వేశారు. దీనిని యాక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజోరుపాల్, జస్టిస్ రేణుక యారా ధర్మాసనం సోమవారం విచారించింది.. రెవెన్యూ ముఖ్య కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, రాజేంద్రనగర్ ఆర్డీవో, తహసీల్దార్, జీహెచ్‌ఎంసీ కమిషనర్‌కు నోటీసులు జారీ చేసింది.

**కాంగ్రెస్ ఎమ్మెల్యేల పిల్‌లో అనధికార ప్రతివాదులకు నోటీసులు**

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడ సర్వే నంబర్ 27లోని 27.18 ఎకరాల భూమి సర్వే నెంబర్లను మార్చేసి భారీ బహుళ అంతస్తుల భవనాల నిర్మాణాలు చేస్తున్నారంటూ నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వేసిన పిల్‌ను హైకోర్టు సోమవారం విచారించింది.

జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, డాక్టర్ మురళీనాయక్ భూక్యా, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచికుళ్ల రాజేష్ రెడ్డి వేసిన పిటిషన్‌లోని ప్రయివేట్ ప్రతివాదులకు నోటీసులు ఇచ్చింది. పిటిషనర్ చెబుతున్న భూమిలో జరిగే 'హైరైజ్' నిర్మాణాలపై వివరణ ఇవ్వాలంది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడ సర్వే నంబర్ 27లోని 27.18 ఎకరాల సర్కార్ భూమిలో ప్రయివేట్ వ్యక్తులు పెద్దెత్తున టవర్లు నిర్మిస్తున్న వాటిపై చర్యలు తీసకోవాలని అధికారులకు గత నెల చివర్లో వినతిపత్రాలు ఇచ్చామని పిటిషనర్ న్యాయవాది చెప్పారు. అధికారుల నుంచి చర్యలు లేవని, అక్రమ నిర్మాణాలు జరుగుతూనే ఉన్నాయని చెప్పారు దీంతో అనధికారిక ప్రతివాదులు సికిందర్ ఖాన్, సలాబత్ ఖాన్, పల్లవి, బెవర్లీ హిల్స్ ఓనర్స్ వెల్ఫేర్ సొసైటీ, బండి బింధులకు నోటీసులు జారీ చేసింది. విచారణను వాయిదా వేస్తూ యాక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజోరుపాల్, జస్టిస్ రేణుకాయారా ధర్మాసనం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.

**గ్రూప్ 1పై జడ్జిమెంట్ రిజర్వు**

గ్రూప్–1 మెయిన్స్ పరీక్ష నిర్వహణలో టీజీపీఎస్సీ తప్పులు చేసిందంటూ దాఖలైన పిటిషన్లలో హైకోర్టు తీర్పు రిజర్వు చేసింది. ఏప్రిల్ నుంచి హైకోర్టులో వాదనలు జరుగుతున్నాయి. గత విచారణ సమయంలో గ్రూప్–1 నియామకాలను నిలిపివేస్తూ మధ్యంతర ఆదేశాలిచ్చిందిఈ మేరకు గత ఏప్రిల్ 17న హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. గ్రూప్ 1 మూల్యాంకనంలో అవకతవకలు, అసమానతలు జరిగాయంటూ దాఖలైన పిటిషన్లపై సోమవారం ఇరుపక్షాల వాదనలు పూర్తికావడంతో తీర్పును రిజర్వు చేస్తున్నట్లు జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావు సోమవారం ప్రకటించారు.

**రేవంత్ పిటిషన్‌పై తీర్పు వాయిదా**

బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తుందంటూ సీఎం ఏ. రేవంత్‌రెడ్డి చేసిన విమర్శలపై బీజేపీ చేసిన ఫిర్యాదు మేరకు కింది కోర్టులోని కేసు విచారణలో ఉంది. దీనిని కొట్టేయాలంటూ రేవంత్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌లో హైకోర్టు సోమవారం తీర్పు రిజర్వు చేసింది. గత ఏడాది పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెంలో కాంగ్రెస్ నిర్వహించిన సభలో రేవంత్ రిజర్వేషన్ల అంశంపై చేసిన ప్రసంగం బీజేపీ ప్రతిష్ట దెబ్బతినేలా ఉందంటూ ఆపార్టీ నేత వెంకటేశ్వర్లు కింది కోర్టులో ఫిర్యాదు చేశారు. ఇది నాంపల్లి కోర్టులో విచారణలో ఉంది. రాజకీయ కక్ష సాధింపులో భాగంగా పెట్టిన ఈ కేసు కొట్టివేయాలని రేవంత్ వేసిన పిటిషన్‌పై జస్టిస్ కె.లక్ష్మణ్ సోమవారం విచారణ పూర్తి చేసి తీర్పును వాయిదా వేశారు.

# ఇంజినీరింగ్ ఫీజులపై సీఎస్ నేతృత్వంలో కమిటీ

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో ఇంజినీరింగ్ సహా వృత్తి విద్యా కోర్సులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) నేతృత్వంలో ఉన్నతస్థాయి కమిటీని నియమించనున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. సోమవారం హైదరాబాద్‌లో ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్స్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఇన్‌స్టిట్యూషన్స్ (ఎఫ్ఏటీహెచ్‌ఐ) ప్రతినిధులు భట్టి విక్రమార్కతో సమావేశాన్ని నిర్వహించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి సంబంధించి ప్రత్యామ్నాయ ప్రణాళికతో నిధులను సమకూర్చుకునే విధానంపై కాలేజీ యాజమాన్యాల ప్రతినిధులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఎఫ్ఏటీహెచ్‌ఐ చైర్మెన్ రమేష్ మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ సకాలంలో విడుదల చేయకపోవడం వల్ల కాలేజీ యాజమాన్యాలు, ఉద్యోగులు పడుతున్న ఇబ్బందులను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. ప్రతిభ ఉన్న విద్యార్థులతోపాటు అధ్యాపకులు కూడా ఇతర రాష్ట్రాలకు వెళ్లడం వల్ల తెలంగాణకు కలిగే నష్టం గురించి వివరించారు. సకాలంలో ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని కోరారు. 2014లో బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చాక ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం నిబంధనలను సరిగ్గా అమలు చేయలేదని అన్నారు. యాజమాన్యాలను పక్షపాత ధోరణితో చూసిందని ఆరోపించారు. కొన్ని యాజమాన్యాల ప్రతినిధులు బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించారని చెప్పారు. ఏండ్ల తరబడి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను పెండింగ్‌లో ఉంచిందన్నారు. దీంతో చాలా కాలేజీలు ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఎదురుచూసే పరిస్థితికి వచ్చాయని వివరించారు. కావాలనే ఫీజులను విడుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని చెప్పారు. కాలేజీలకు టోకెన్లు ఇచ్చిన రూ.1,500 కోట్లు వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2023–24 విద్యాసంవత్సరం నుంచి పెండింగ్‌లో ఉన్న ఎస్సీ,ఎస్టీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రకటించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను మూడు నెలల్లోగా చెల్లించాలని సూచించారు. గత విద్యాసంవత్సరంలోని ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఆర్నెల్లలోగా విడుదల చేయాలని చెప్పారు. 2025–26 విద్యాసంవత్సరం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు కొత్త నిబంధనలను అమలు చేయాలన్నారు. అక్టోబర్ 30 నాటికి దరఖాస్తులను స్వీకరించాలని కోరారు. డిసెంబర్ 31 నాటికి మొదటి క్వార్టర్, మార్చి 31 నాటికి రెండో క్వార్టర్, జూన్ 30 నాటికి



మూడో క్వార్టర్, సెప్టెంబర్ 30 నాటికి చివరి క్వార్టర్ నిధులను విడుదల చేయాలని సూచించారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను విడుదల చేయాలని కోరారు. కొత్త ఫీజు రీయింబర్స్‌మెంట్ కొత్త విధానాన్ని రూపొందించాలని వివరించారు. సీడ్ ఫండ్ రూ.1,500 కోట్లు కేటయించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా రూ.300 కోట్లు వస్తాయని చెప్పారు. వ్యాపార సంస్థలపై విధించిన సెస్ ద్వారా రూ.375 కోట్లు వస్తాయని వివరించారు. విద్యాసంస్థలు కార్పస్ ఫండ్ కోసం రూ.389 కోట్లు ఇవ్వాలని అన్నారు. హాస్టళ్ల లీగలైజేషన్, కార్పస్ ఫండర్ డిపాజిట్ కోసం 50 కోట్లు ఇలా వివిధ పేర్లతో నిధులను సేకరించాలని కోరారు. ఈ విధానాన్ని అమలు చేస్తే రాష్ట్ర ప్రభుత్వంపై ఎలాంటి భారం ఉండబోదని స్పష్టం చేశారు. ఈ అంశాలను పరిశీలిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఎస్ కె రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఎస్సీ అభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీధర్, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, కాలేజీ యాజమాన్యాల ప్రతినిధులు ప్రదీప్‌రెడ్డి, కొడాలి కృష్ణారావు, నాగయ్య చౌదరి, రవి కెఎస్, రవీందర్‌రెడ్డి, కె రాందాస్, పి రమేష్‌బాబు, పరమేశ్వర్‌రెడ్డి, సునీత భూపాల్‌రెడ్డి, సత్యనారాయణ, మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఆస్పత్రులకు అత్యాధునిక సాంకేతిక పరికరాలు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న టిమ్స్, హాస్పిటల్స్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో మెడికల్, డయాగ్నస్టిక్స్ ఎక్విప్‌మెంట్, ఫర్నీచర్ కొనుగోలు చేయాలని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ఉన్నతాధికారులను ఆదేశించారు. కొత్త ఆస్పత్రులపై సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ వైద్యసేవల మౌలిక సదుపాయాల సంస్థ కార్యాలయంలో మంత్రి సమీక్షించారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని, అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేయాలని సూచించారు. కార్పొరేట్ ఆస్పత్రుల్లో వినియోగిస్తున్న ఎక్విప్‌మెంట్ ఏంటో డాక్టర్లను అడిగి తెలుసుకోవాలని ఆదేశించారు. డాక్టర్లు, సిబ్బంది, పేషెంట్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఫర్నీచర్ కొనుగోలు చేయాలని కోరారు. కొత్త ఆస్పత్రులకు రోగులు ఎక్కువగా వచ్చే అవకాశ ముందనీ, ఆ అంచనాలకు తగ్గట్టుగా ఫర్నీచర్, ఎక్విప్‌మెంట్ సరిపడా ఉండాలని తెలిపారు. కొనే ప్రతి వస్తువుకూ వారంటీ ఉండాలనీ, నిర్వహణ విషయంలో సప్లయర్లను బాధ్యులుగా చేయాలని చెప్పారు. ఒక్క వస్తువు కూడా రిపేర్‌లో లేదా నిరుపయోగంగా ఉండే పరిస్థితి ఉండకూడదని తేల్చి చెప్పారు. అవసరమైన చోట ఎంఆర్‌ఐ యంత్రాల ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించినట్టు మంత్రి తెలిపారు. ఎంఆర్‌ఐ మిషన్ల కొనుగోలు, ఇన్‌స్టాలేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.

**వైద్య పరికరాల నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థ**

ప్రభుత్వాస్పత్రుల్లో వైద్య పరికరాల నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు




చేయాలని హెల్త్ సెక్రెటరీకి సూచించారు. టీజీఎంఎస్‌ఐడీసీ హెడ్డాఫీసులో ఐదుగురు బయోమెడికల్ ఇంజనీర్లతో కూడిన సెంట్రల్ మానిటరింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. టీజీఎంఎస్‌ఐడీసీలో ఎక్విప్‌మెంట్ విభాగం జనరల్ మేనేజర్‌గా సీనియర్ బయోమెడికల్ ఇంజనీర్‌ను నియమించాలని సూచించారు. ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో సబ్ యూనిట్లను ఏర్పాటు చేయాలనీ, అవసరాన్ని బట్టి ప్రతి సబ్ యూనిట్‌లో ఒకరిద్దరు బయోమెడికల్ ఇంజనీర్లను నియమించాలని ఆదేశించారు. ఎక్విప్‌మెంట్ మెయింటెనన్స్ విషయంలో ఆస్పత్రుల్లో పని చేసే టెక్నీషియన్లకు, ఎలక్ట్రీషియన్లకు బేసిక్ ట్రైనింగ్ ఇప్పించాలని సూచించారు.


## నర్సాపూర్ లో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం....



ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేసిన దృశ్యం

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి జులై 7 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బర్కుంట నరేందర్ మాట్లాడుతూ 1994 లో 59 షెడ్యూల్ కులాల వర్గీకరణ కోసం లి ఎమ్మార్పీఎస్ ను పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ప్రారంభించి దాదాపు 30సంవత్సరాలనుండి నిర్వీరమంగా పోరాటం చేసి చివరికి దేశ ప్రధాని ని ఒప్పించి కేంద్రంలో, రాష్ట్రం లో వర్గీకరణ బిల్లు ఆమోదం పొందే లాగా కృషి చేసినందుకు గాను వారికీ కేంద్రం పద్మశ్రీ అవార్డు ఇచ్చి గౌరవించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇంద్రకరణ్ రెడ్డి, రమేష్, రాంరెడ్డి,నాయకులు సంఘనాయకులు ముత్యం, సాగర్, ప్రతాప్, అశోక్, రాజు, సుబ్బయ్య, రాము, రాజేందర్, ప్రవీణ్, నరేష్ లు పాల్గొన్నారు...

## ఎంఆర్పీఎస్ జెండా ఆవిష్కరణ వేడుకల్లో పాల్గొన్న ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్



ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే

నిర్మల్ జిల్లా భైంసా జులై 7 అమృత్ తెలంగాణ భైంసా మండలంలోని బిజ్జూర్ గ్రామంలో ఎంఆర్పీఎస్ పతాకాన్ని ఎమ్మెల్యే ఎగురవేశారు. ఈ సందర్భంగా మాదిగల హక్కుల సాధనకోసం ఎంఆర్పీఎస్ ఆవిర్భవించిదని,ఎమ్మార్పీఎస్ మాదిగలను ఏకతాటిపై నడిపిన తమ నేత పద్మ శ్రీ మందకృష్ణ మాదిగకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఎంఆర్పీఎస్, నాయకులు ,గ్రామస్థులు, పాల్గొన్నారు

## అన్నదాతల సంక్షేమమే లక్ష్యంగా..

### ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ...






రైతులకు ఎఫ్ఎస్ఎం మినీ కిడ్స్ అందజేస్తున్న ఎమ్మెల్యే

నిర్మల్ జిల్లా ముధోల్ జులై 7 అమృత్ తెలంగాణ ముధోల్ మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో NFSM మినికిట్స్ కంది విత్తన పంపిణీని కార్యక్రమన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి కష్టం రానివ్వకుండా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ సూచనలు, సలహాలు అందివ్వాలని ఆదేశించారు. వివిధ గ్రామాల రైతులకు కందులు మినికిట్స్ అందజేశారు

## రెండోరోజూ కొనసాగుతున్నభూ పోరాటం



భువనగిరి :అమృత్ తెలంగాణ: భువనగిరి పట్టణంలో సర్వేనెంబర్ 700 లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు పోరాటం కొనసాగిస్తామని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ తెలిపారు. సోమవారం సర్వేనెంబర్ 700 కొనసాగిస్తూ. నిరసన రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. 2005 లో పేదలకు పట్టాలు ఇచ్చి 20 సంవత్సరాలు అయినప్పటికీ, ఇంటి స్థలాలు ఇవ్వకపోవడంతో ఈ గుడిసెల పోరాటం రెండవ రోజు కొనసాగుతున్నదన్నారు.

## ఆదిలాబాద్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రంగినేని మనిషా తండ్రి రిటైర్డ్ సీఐ లచ్చన్న హఠాన్మరణం





అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రంగినేని మనిషా తండ్రి రిటైర్డ్ సీఐ లచ్చన్న హఠాన్మరణం చెందారు . విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా లచ్చన్న పార్థివదేహానికి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట బీజేపీ నాయకులు ఉన్నారు.

## ప్రజావాణి కి 91 దరఖాస్తులు



అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం లో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల విభాగానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సలోని లు హాజరై అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో ఆయా మండలాల నుండి వచ్చిన 91 అర్జీలను స్వీకరించి సంబంధిత అధికారులకు ఇస్తూ తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ఆయా శాఖల అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, స్కూల్స్, అంగన్వాడి కేంద్రాలు, వ్యవసాయ శాఖకు సంబంధించిన ఫర్టిలైజర్స్ షాప్స్, తదితర, హాస్టల్స్, వైద్య శాఖకు సంబంధించి ఆశ వర్కర్లు, anm లు ఫీల్డ్ విసిట్, ఫ్రై డే డ్రై డే, rbsk టీమ్, తదితర శాఖల అధికారులు, మండల అధికారులు, సిబ్బంది ఫీల్డ్ కి వెళ్లి వివరాలు సేకరించి రిపోర్ట్ ఎప్పటికప్పుడు సమర్పించాలని ఆదేశించారు. ముఖ్యంగా స్కూల్, హాస్టల్స్ లలో బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం భోజనం, డిన్నర్ వీటి పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో rdo వినోద్ కుమార్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనదిచేయనైనద

## ఆదివాసీ గూడెల్లో మొహర్రం పండుగ జరుపు కోవడం ఆనందంగా ఉంది - ఆడే గజేందర్



అమృత్ తెలంగాణ న్యూస్ : మొహర్రం పండుగ దృష్ట్యా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ సోమవారం గుడిహత్నూర్ మండలంలోని మన్కపూర్ ,మాన్కాగుడాతో పాటు, వైజాపూర్ ఆదివాసీ గ్రామాల్లో పీర్లను దర్శించుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మొహర్రం పండుగను ఆదివాసీ గూడెల్లో జరుపుకోవడం ఆనందంగా ఉందని, ప్రజలు సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. గ్రామస్తులు ఆడే గజేందర్ ఘనంగా స్వాగతం పలికి,శాలువాతో సత్కరించారు. ఆయన వెంట నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## అవుతాపురం ఘటనలో ఇద్దరికి రిమాండ్

పెద్దవంగర :అమృత్ తెలంగాణ: వివాహిత మృతికి బాధ్యులైన ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై కనుకుల క్రాంతి కిరణ్ తెలిపారు. అవుతాపురం ఘటన కేసు వివరాలను సోమవారం ఎస్సై వెల్లడించారు. గ్రామానికి చెందిన ఓ వివాహిత ఈనెల 3న ఇంట్లో ఎవరూ లేని సమయంలో అనుమానాస్పదంగా మృతి చెందింది. మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు అవుతాపురం గ్రామానికి చెందిన సలిదండి ప్రవీణ్, తొర్రూరు పట్టణానికి చెందిన చిదిరాల రాజు నిందితులను కోర్టులో హాజరు పరచగా, న్యాయమూర్తి వారికి 12 రోజుల రిమాండ్ విధించారు. నిందితులను మహబూబాబాద్ సబ్ జైల్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## త్వరలో 87 కోట్ల రూపాయల నిధులతో అర్లి బ్రిడ్జి నిర్మాణం ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్



కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

నిర్మల్ జిల్లా లోకేశ్వరం జూలై 7 అమృత్ తెలంగాణ 87 కోట్ల రూపాయల నిధులతో త్వరలో అర్లీ నిర్మాణాన్ని చేపట్టనున్నామని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. సోమవారం లోకేశ్వరం మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ 35 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గం దురదృష్టమో, గత రాజకీయ నాయకుల తప్పిదమేమో గాని అప్పటి ప్రభుత్వం 46 కోట్ల నిధులు మంజూరు చేస్తే, టెండర్ ప్రక్రియ జరగక పోవడం మూలంగా నిధులు వెనక్కి వెళ్లాయన్నారు. వంతెననిధులు మంజూరు ఇవ్వాలని శాసనసభలో రాత్రి 11:30 గంటలకు అసెంబ్లీలో సమస్యను విన్నవించడం జరిగిందని హ్యామ్ పథకం కింద 87 కోట్ల నిధులు మంజూరు కానున్నాయని, రెండు నెలల్లో నిర్మాణ పనుల ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో రోడ్ల సమస్యలపై చర్చించడం జరిగిందని పంచాయతిరాజ్ లో 127కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం చేపట్టనున్నామన్నారు. 10 సంవత్సరాల బి ఆర్ఎస్ పాలనలో లోకేశ్వరం మండలానికి అన్యాయం జరిగిందని ఎత్తిపోతల పథకాలు అన్నిటిని

ఉపయోగంలోకి తెచ్చి రైతాంగానికి సాగునీరు అందిస్తామన్నారు. రాజకీయాల కతీతంగా నాయకులందరూ అభివృద్ధికి పాటుపడాల్సిందిగా సూచించారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో అధికారులు,కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ దత్తాత్రేయ మందిరం మంజూరు కాఫీ ని అందజేసిన ముధోల్ మాజీ శాసనసభ్యులు శ్రీ జీ విఠల్ రెడ్డి




మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి ని సన్మానిస్తున్న పల్సి గ్రామస్తులు

నిర్మల్ జిల్లా భైంసా జులై 7 అమృత్ తెలంగాణ మాజీ ఎమ్మెల్యే జి విఠల్ రెడ్డి,నివాసంలో కుబీర్ మండలంలోని పల్సి గ్రామంలో దత్తాత్రేయ అప్రూవల్ కాపి ని ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కు మరియు మన నిర్మల్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు కూ మాజీ ఎమ్మెల్యే జీ విఠల్ రెడ్డి కి ఆలయ కమిటీ సభ్యులు,వీడీసీ సభ్యులు భక్తులు, యువకులు, మహిళా భక్తులు, గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ కళ్యాణ్, మాజీ జడ్పీటీసీశంకర్ చౌహన్, మాజీ ఏఎంసీ చైర్మన్ సంతోష్ మాజీ సర్పంచ్ లు విజయ్, రాజు డైరెక్టర్ సత్యనారాయణ మరియు దత్తత్రి దేవాలయం

అధ్యక్షులు సుద్ద భూమన్న,ఉప అధ్యక్షులు సత్యనారాయణ,బీరప్ప దేవాలయం అధ్యక్షులు లక్ష్మణ్,తోట రాందాస్, రాములు,మాజీ ఉప సర్పంచ్ ధాత్తు, అశోక్, నారాయణ,శేఖర్, రాకేష్, దేవేందర్, వెంకటి, లింగన్న మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగలింగం,సాయినాథ్, మిలింద్, తదితరులు ఉన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి,




కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి జులై 7 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల కేంద్రంలో సోమవారం రైతు వేదికలో కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భవ దినోత్సవం

రాయపర్తి : అమృత్ తెలంగాణ: ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భవ దినోత్సవాన్ని సోమవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ జిల్లా ధర్మయ్య మాదిగ జెండా ఆవిష్కరించారు. తదుపరి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకుని ఎమ్మార్పీఎస్ నాయకులు భారీ కేక్ కట్ చేశారు. అనంతరం నాయకులు బిఆర్ అంబెద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలు వేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, గారె నర్సయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు పీరని రాజు, ఐత కుమార్, కుమార్, గారె కర్ణాకర్, ఐత భాస్కర్, బచ్చలి యాకయ్య, లింగాల దిలీప్, ఐత చందు, జేరిపోతుల ప్రవీణ్, జేరిపోతుల పరుశరాం, దర్గయ్య, ఐత కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే సంబంధిత శాఖలు సమన్వయంతో ప్రజల సమస్యలు పరిష్క రించాలని సూచించారు. భూభారతి చట్ట అమలుపై తహసీల్దార్లు కచ్చితంగా పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. వనమహోత్సవం సందర్భంగా మొక్కల నాటే కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. త్వరలో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుల అధ్యక్షతన నిర్వహించనున్న దిశా కమిటీ సమావేశానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాలపై సమగ్ర నివేదికలను సిద్ధం చేయాలని సూచించారు. జూలై 9న జిల్లా కేంద్రంలో ఫోక్సో చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు, న్యాయనిపుణులు పాల్గొని చట్ట విశ్లేషణ చేస్తారని పేర్కొన్నారు. అంతేకాక, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని, ఎస్సీ/ఎస్టీ కమిషన్ ఆదేశాల



ప్రకారం ప్రతి నెల 30వ తేదీన సివిల్ రైట్స్ దినోత్సవాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నకిలీ పత్రాలు సృష్టించి ప్లాట్ అమ్మి మోసం చేసిన ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగుల అరెస్టు, రిమాండ్ - అదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.

**చీటింగ్ ఘటనలో ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు.**

**ప్లాటుకు నకిలీ పత్రాలు సృష్టించి మోసం.**

**ప్లాట్ ను రెవెన్యూ అధికారులు కేటాయించినట్లు నకిలీ పత్రాలు సృష్టి.**

**చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమానులే.**

**బాధితులు ఎవరైనా నిర్భయంగా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించండి.**

**మోసం చేసేవారి పై, ఫోర్జరీ చేసే వారిపై పోలీసు యంత్రాంగం కఠిన చర్యలు తీసుకుంటుంది.**

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి

నిందితుల వివరాలు

A1) కొండూరి గంగాధర్ (55) s/o గంగన్న, ఆఫీస్ సబార్డినేట్ జిల్లా పరిషత్ కార్యాలయం, విద్యానగర్ ఆదిలాబాద్.

A 2) దేవల్ల గోవర్ధన్ (54) s/o రాములు, ఎంప్లాయిమెంట్ ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్, రిక్షా కాలనీ ఆదిలాబాద్.

వివరాలలో

ఆదిలాబాద్ జిల్లాలో రెవెన్యూ అధికారులు కేటాయించినట్లుగా నకిలీ పత్రాలను సృష్టించి ప్లాటును విక్రయించి మోసానికి పాల్పడిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఫిర్యాదు దారురాలు ఠాకూర్ రూపరాణి ఫిర్యాదు మేరకు ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, నిర్మల్‌కు చెందిన ఠాకూర్ రూపరాణి (44) భర్త ఠాకూర్ రవీందర్ సింగ్ పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరింగ్ జిల్లా పరిషత్, ఆదిలాబాద్‌లో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేసేవారు. ఈ క్రమంలో ఆయనకు కొండూరి గంగాధర్ అనే నాల్గవ తరగతి ఉద్యోగి పరిచయమయ్యాడు. గంగాధర్, సర్వే నంబర్ 346, ప్లాట్ నంబర్ 179, అటెండర్స్ కాలనీ, ఆదిలాబాద్ లో ఎంప్లాయిమెంట్ ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్ దేవల్ల గోవర్ధన్ పేరు మీద ఒక ప్లాటు అమ్మకానికి ఉందని రవీందర్ సింగ్‌కు తెలిపాడు. నిజానికి ఈ ప్లాటు 1996 సంవత్సరంలో ప్రభుత్వం తహసిల్దార్ ద్వారా అమీరుద్దీన్ అనే వ్యక్తికి కేటాయించినట్లుగా రెవెన్యూ అధికారులు నిర్ధారించారు. ఈ ప్లాటను 2006లో రూపరాణి, ఆమె భర్త ఆ ప్లాటును చూసి నచ్చడంతో, కె. గంగాధర్, డి. గోవర్ధన్ సమక్షంలో రూ. 65,000/- చెల్లించారు. 2006 నవంబర్ 10న కె. గంగాధర్ మధ్యవర్తిత్వం వహించి దేవల్ల గోవర్ధన్ తో అమ్మకపు ఒప్పందం చేయించాడు. తరువాత రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నంబర్ 4433/06 ప్రకారం రూపరాణి పేరు మీద ప్లాటు రిజిస్టర్ అయింది. భర్తకు బదిలీ కావడంతో వారు నిర్మల్‌కు మారారు. ఆదిలాబాద్‌కు వచ్చినప్పుడల్లా తమ ప్లాటును చూసుకునేవారు. అయితే, ఇటీవల ఆ ప్లాటు వాస్తవానికి అమీర్ ఖాన్ కుమారుడు అహ్మద్ ఖాన్‌కు చెందినదని గుర్తించారు. నకిలీ పట్టా పత్రాలను అసలు పత్రాలుగా చూపించి తమను మోసం చేశారని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. రూపరాణి ఫిర్యాదు మేరకు ఆదిలాబాద్ పోలీసులు క్రైమ్




మాట్లాడుతున్న డిఎస్పి జీవన్ రెడ్డి

నంబర్ 409/2025 కింద భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్లు 467, 468, 420 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనకు సంబంధించిన మరింత సమాచారం దర్యాప్తు పూర్తయిన తర్వాత వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు. ఇదివరకే ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో కొండూరి గంగాధర్ పై కేసు నమోదువై అరెస్ట్ అయి జైలుకు రిమాండ్ కు వెళ్లడం జరిగిందని తెలిపారు. ఈ కేసు నందు ప్రస్తుతం నిందితులు ఇద్దరు అరెస్టు అయి 14 రోజుల జ్యూడిషరీ రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమానమే అని తప్పుచేసే ఎంతటి వారినైనా జిల్లా పోలీస్ యంత్రాంగం విడిచి పెట్టేది లేదని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. బాధితులు ఎవరైనా జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని నిర్భయంగా సంప్రదించాలని చీటింగ్ చేసిన ఫోర్జరీ చేసిన వారిని జిల్లా పోలీసు యంత్రాంగం విడిచిపెట్టదని తెలిపారు.

# ఇదేం హైవే.. నాణ్యత డొల్ల.!

దుబ్బాక :అమృత్ తెలంగాణ: రూ.1461 కోట్ల వ్యయంతో ఎల్కతుర్తి - మెదక్ 134 కిలోమీటర్ల పొడవున నిర్మిస్తున్న నేషనల్ హైవే 765 డీజీ పనుల్లో డొల్లతనం కనబడుతుంది. సరైన నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదు. రహదారి పొడవునా భద్రత చర్యలు ఏర్పాటు చేయకపోవడంతో తరచూ వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. కొన్ని సందర్భాల్లో ప్రాణాలు సైతం కోల్పోయారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలోని తిమ్మాపూర్, హబ్సిపూర్, ధర్మారం, అక్బర్ పేట భూంపల్లి మండలంలోని చిట్టాపూర్ గ్రామాల మీదుగా పోతారెడ్డిపేట గ్రామ శివారు వరకు 15 కిలోమీటర్ల మేర ఈ నేషనల్ హైవే విస్తరణ పనులు పలుచోట్ల అసంపూర్తిగా, నాణ్యత లోపాలతో దర్శనమిస్తున్నాయి.

అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని చిట్టాపూర్ - భూంపల్లి చౌరస్తా వెళ్లేదారిలో చౌదర్ పల్లి కమాన్ వద్ద నిర్మించిన కల్వర్టు వద్ద ఇరువైపులా రోడ్డును సరిగా వేయలేదు. రెండు వైపులా కంకర తేలి ప్రయాణికులు జారిపడ్డ సంఘటనలు ఉన్నాయి. అలాగే చిట్టాపూర్ నుంచి హబ్సిపూర్ వెళ్లే దారిలో మోతె కమన్ దగ్గర డేంజర్, డైవర్షన్ బోర్డులు ఏర్పాటు చేయలేదు. రహదారి విస్తరణ పనులు సగం వరకే నిర్మించారు.

చాలా చోట్ల డివైడర్ లు లేవు. నామమాత్రంగా కల్వర్టులు నిర్మించారు. మూల మలుపుల వద్ద డేంజర్ బోర్డులు, డైవర్షన్ బోర్డులు, సేఫ్టీ బారికేడ్లు, స్టిక్కర్లు ఏర్పాటు



చేయలేదు. కొన్నిచోట్ల ఉన్న అవి అంతంత మాత్రంగానే ఉన్నాయి. రాత్రివేళల్లో ప్రయాణించే వాహనాదారులకు ఇవేవీ కనిపించక ప్రమాదాల బారినపడి ప్రాణాలు కోల్పోతున్నారు. రోడ్లకు ఇరువైపులా కొన్ని చోట్ల నిర్మించిన డ్రైనేజీలపై స్లాబులను వేయలేదు. భద్రత చర్యలు చేపట్టడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారు. సంబంధిత అధికారులు నాణ్యత ప్రమాణాలతో రోడ్డును నిర్మించేలా చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# విత్తన సేకరణలో మామిళ్ళవారి గూడెం ప్రథమ స్థానం

అశ్వారావుపేట :అమృత్ తెలంగాణ: జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆదేశానుసారం పాఠశాలల్లో నిర్వహించిన విత్తన సేకరణ చాలెంజ్ లో మండలంలోని ఎంపీపీ ఎస్ మామిళ్ళవారిగూడెం మొదటి వరుసలో ఉంది. వ్యక్తిగత విభాగంలో జెడ్పీ హెచ్ ఎస్ అశ్వారావుపేట 7వ తరగతి విద్యార్థి రామ సత్య సతీష్ ప్రథమ స్థానంలో నిలిచాడు. మండలంలో 35 పాఠశాలలు విత్తన సేకరణలో పాల్గొన్నాయి. ఇందులో ఎంపీపీఎస్ మామిళ్ళవారిగూడెం విద్యార్థులు మండల మొత్తంలోనే అత్యధికంగా 60 రకాల విత్తనాలను 25 కేజీలు సేకరించారు. అశ్వారావుపేట కాంప్లెక్స్ పరిధిలో నిర్వహించిన సేకరణలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 20 కేజీల విత్తనాలను సేకరించి సముదాయ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. పాఠశాల స్థాయిలో అధికంగా విత్తనాలు సేకరించి ఏడవ తరగతి చదువుతున్న రామ సత్య సతీష్ వ్యక్తిగతంగా ప్రథమ స్థానంలో నిలిచాడు. సోమవారం పాఠశాలలో నిర్వహించిన వన మహోత్సవ ఈ విద్యార్థికి స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ బహుమతిని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విత్తన సేకరణలో విద్యార్థులు పాల్గొనడం అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఒక మొక్కను నాటి, ఆ విషయాన్ని పదిమందికి తెలియచేయాలని తెలిపారు. తద్వారా మొక్కలు నాటే ఉద్యమంలో ప్రతి ఒక్కరు




పాల్గొనేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎంఈఓ పొన్నగంటి ప్రసాదరావు, ప్రధానోపాధ్యాయురాలు పి.హరిత మండల అధికారులు,అటవీ సిబ్బంది,,ప్రజా ప్రతినిధులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మావల గ్రామంలో నీటిగుంతలో పడిన చిన్నారుల కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ మావల గ్రామంలో నీటిగుంతలో పడిన చిన్నారుల కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి బోరజ్ మండలం పిపర్వాడ గ్రామానికి చెందిన సరసన్ వెంకట్ రెడ్డి (ఆరెంజ్ ట్రావెల్స్ ) అంత్యక్రియల్లో పాల్గొని, జైనాథ్ మండలం కరంజి గ్రామానికి చెందిన కీర్తిశేషులు గణపతి రెడ్డి సతీమణి ఏనుగు సుస్మిత మరణించడం తో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి%శీ%చడం జరిగింది. తదనతరం ఆదిలాబాద్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రంగినేని మనీష తండ్రి రిటైర్డ్ సీఐ లచ్చన్న మరణించగా వారి కుటుంబ సభ్యులను ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి తో కలిసి శ్రీకాంత్ రెడ్డి పరామర్శించడం జరిగింది. వారివెంట మావల కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, ఆదిలాబాద్



కుటుంబ సభ్యులను ఓదరుస్తున్న శ్రీకాంత్ రెడ్డి

జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల నాగరాజు,నలిమేల నవీన్ రెడ్డి, రెండ్ల రాజన్న, రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణకు జాతీయ, అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు అవకాశం ఇవ్వాలి



ఆలేరు :అమృత్ తెలంగాణ: తెలంగాణ రాష్ట్రంలో జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడలు నిర్వహించడానికి అవకాశం ఇవ్వాలని కేంద్ర కార్మిక ఉపాధి యువజన సర్వీసులు క్రీడల శాఖ మంత్రి మానసిక్ మాంధవ్యను సీఎం రేవంత్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, డా.మల్లు రవి ఆదివారం ఢిల్లీలో కలిసి విజ్ఞప్తి చేశారు. ఖేలో ఇండియా గేమ్స్ లలో భాగంగా 40వ జాతీయ క్రీడలను తెలంగాణలో నిర్వహించడానికి అవకాశం ఇస్తే అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. ఖేలో ఇండియా పథకం కింద క్రీడాకారులకు శిక్షణ, వసతి, ఆట స్థలాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించాలని కోరినట్లు చెప్పారు.

గత కాంగ్రెస్ ప్రభుత్వంలో క్రీడాకారులకు ఉచితంగా రైల్వే ప్రయాణం చార్జీల్లో రాయితీ ఇచ్చినట్లుగానే ప్రస్తుతం కూడా ఇవ్వాలని అన్నారు. హై స్కూల్ స్థాయి నుండి విద్యార్థులు ఆటలో మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం నుండి ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. వీరితో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (క్రీడలు) ఏ.పీ జితేందర్ రెడ్డి ఉన్నారు

# జర్నలిస్ట్ ప్రసాద్ కుటుంబానికి ఎమ్మెల్యే పరమార్శ



సిరిసిల్ల :అమృత్ తెలంగాణ: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో టీవీ9 రిపోర్టర్ ప్రసాద్ ఆకస్మిక మరణం చెందిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సోమవారం ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.20000 ఆర్థిక సహాయం అందించారు. కలెక్టర్ తో మాట్లాడి కలెక్టర్ స్పెషల్ ఫండ్ నుంచి ఆర్థిక సాయం అందించాలని కోరారు. దీంతో కలెక్టర్ స్పందిస్తూ రూ.50,000 అందిస్తామని హామీ ఇచ్చారు. వారం రోజుల్లో డబల్ బెడ్ రూమ్ ప్రొసీడింగ్ అందించేలా చర్యలు తీసుకోవాలని జర్నలిస్ట్ సంఘాలు కోరాయి. దీనిపై ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్పందిస్తూ.. ప్రభుత్వ విప్ శ్రీనివాస్ తో మాట్లాడి.. డబల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రసాద్ కుటుంబానికి అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. జర్నలిస్టుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఆయనతో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగీతం శ్రీనివాస్ సంగీతం శ్రీనాథ్, ఆకునూరి బాలరాజు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ వితరణ..



తంగళ్ళపల్లి : అమృత్ తెలంగాణ: దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోటుబుక్కులు పంపిణీ చేశారు. సిరిసిల్ల పట్టణంలోని గీతా నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గీత నగర్, విద్యానగర్ కు చెందిన విద్యాభిమానులు విద్యార్థులకు సోమవారం బుక్కులు పంపిణీ చేశారు. గుండేటి వేణు, బండారి శివ, గుగ్గిళ్ళ రాజేష్, శ్రీగాద సిద్ధు, కట్ల సత్యనారాయణ -విమల, చిందం వెంకటస్వామి కలిసి దాదాపు రూ.10వేల విలువ గల ప్రింటెడ్ నోట్స్ విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా దాదాలకు ప్రధానోపాధ్యాయులు సుభాష్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# అమ్మల్లాంటి మహిళలకు నేను అండగా ఉంటా: ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్ .అమృత్ తెలంగాణ: సమాజంలో తల్లి ప్రేమను మించింది లేదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో మదర్ ఎడ్యుకేషన్ – రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచితకుట్టు శిక్షణ ధ్రువపత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ ధ్రువపత్రాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అమ్మల్లాంటి మహిళల కోసం నేను అండగా ఉంటానని అన్నారు. మహిళల కమిట్మెంట్ చాలా గొప్పదనీ, వారి కుటుంబం కోసం తమ జీవితాన్ని త్యాగం చేస్తారని తెలిపారు. ఈ రోజుల్లో మహిళలు రాణించని రంగం లేదని అన్నారు.

యుద్ధ విమానాలు నడుపుతున్నారనీ, యుద్ధాల్లో పాల్గొంటున్నారని తెలిపారు. మన మునుగోడు నియోజకవర్గంలో మీ భర్త తప్పు చేస్తే నిలదీయ్యండి. వినకపోతే నాకు చెప్పండని ఈ వేదికపైనుంచి మహిళలకు పిలుపునిచ్చారు. మహిళలను హింసించే వారు ఇప్పటికైనా మారాలని ఉద్భోదించారు. మహిళలు ధైర్యంగా ఉండాలి, భర్త వైఖరిని మార్చాలని అన్నారు. కుటుంబం గురించి అర్థం అయ్యేలా వివరించాలనీ మహిళలను కోరారు. మహిళా ఫౌండేషన్ ప్రారంభించడం ఆనందంగా ఉందని, ఉచితంగా కుట్టు శిక్షణ తీసుకున్న మహిళలను ఆయన అభినందించారు. చౌటుప్పల్ ము న్సిపాలిటీలో 67% మంది మహిళలు శిక్షణ పొందేలా తోడ్పాటును అందించిన బొజ్జ సంధ్య రెడ్డి సేవలు మర్చిపోకూడదని తెలిపారు.

సంధ్యారెడ్డి లాంటి వారికీ నా సహకారం, ప్రభుత్వ సహకారం ఉంటుందని అన్నారు. మహిళలు ఉచితాలు అడగడం లేదు.. వాళ్ళ కాళ్ళ పైన కష్టపడతారు, అదే కోరుకుంటున్నారని తెలిపారు. నిన్న పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపిన వారికి పురస్కారాలు అందజేసిన కార్యక్రమంలో 80% మంది విద్యార్థినులు ఉ న్నారని గుర్తు చేశారు. నేను మునుగోడు నియోజకవర్గంలో బెల్ట్ షాపుల నిర్మూలనను



సాధ్యం చేశానని, మహిళలు ఇప్పుడు సంతోషంగా ఉన్నారని అన్నారు. మా అమ్మ గారి పేరిట కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా రూ.15 కోట్లతో వృద్ధాశ్రమం స్థాపించానని, కరోనా సమయంలో కోట్లాది రూపాయలతో నిత్యావసర సరుకులు అందించానని, రూ.25 లక్షలతో విద్యలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ప్రోత్సహించడానికి నగదు బహుమతి ఇచ్చానని తెలిపారు.

వలిగొండ రోడ్ లో ఒక ఎకరం స్థలాన్ని ప్రభుత్వం తరపున కేటాయించి స్కిల్ డెవలప్మెంట్ కోసం అవసరమైతే రూ.5 కోట్ల వరకు ఖర్చు చేసి, భవనం కట్టిస్తానని మహిళలకు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు వినతి ప్రతం అంద జేసిన సీపీఐ(ఎం) నాయకులు



వలిగొండ :అమృత్ తెలంగాణ: మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో సోమవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) కార్యదర్శి బుగ్గ చంద్రమౌళి మాట్లాడుతూ.. పులిగిల్ల గ్రామంలో పునాది గాని కాలువ పనులు వెంటనే ప్రారంభించాలని కోరారు. పులిగిల్ల గ్రామంలో వ్యవసాయం సాగు చేయడానికి నీళ్లు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.

ఈ కాలువ ద్వారా పులిగిల్ల గరైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. పులిగిల్ల నుండి కేర్చుపల్లి వలిగొండ రోడ్డును వేయాలన్నారు. అదేవిధంగా గత ఆరు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న పింఛన్లను వెంటనే అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల విషయంలో పులిగిల్ల గ్రామంలో జనాభా ఆధారంగా ఇండ్లను కేటాయించాలని కోరారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు మాట్లాడుతూ.. గ్రామంలో అత్యంత యువత ఉన్నందున ఆటలు ఆడేందుకు క్రీడా ప్రాంగణం, గ్రంథాలయ ఏర్పాటు చేయాలని కోరారు.

ఎస్సీ కాలనీ వాసులకు స్మశాన వాటిక, వాటర్ సౌకర్యం కల్పించాలని కోరారు. కంచనపల్లి పులిగిల్ల రోడ్డు చేపట్టాలని ఎమ్మెల్యేను కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించి, రానున్న రోజుల్లో ఈ సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డమాను వెంకటయ్య, వేముల చంద్రయ్య, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు వడ్డేమాన్ మధు, సీపీఐ(ఎం) నాయకులు కొమ్మిడి సత్తిరెడ్డి, వేముల అమరేందర్, మారబోయిన ముత్యాలు, బొడ్డు రాములు, దెయ్యాల నరసింహ, వేముల ప్రవీణ్, సందెల సాయిలు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్లో ఒంటిపై పెట్రోల్ పోసుకున్నరైతు..

భువనగిరి :అమృత్ తెలంగాణ: ఓ రైతు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగి, విసుకు చెంది, చేసేదేమీ లేక ఏమీ తోయని పరిస్థితిలో కలెక్టర్ కార్యాలయంలో ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిరసన వ్యక్తం చేసిన సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యాప్రాల్ గ్రామానికి చెందిన అగ్గి రెడ్డి అనే వ్యక్తి 2005 సంవత్సరంలో బొమ్మలరామారం మండలంలోని నాగినేనిపల్లి గ్రామంలో తడకపల్లి అగ్గిరెడ్డి అనే వ్యక్తి వద్ద 340,345,346 సర్వే నెంబర్లలో సుమారు రెండున్నర ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం పాస్ బుక్కులను జారీ చేసింది. కానీ ఆ సమయంలోనే ధరణి చట్టాన్ని తీసుకొచ్చింది. అప్పటినుంచి ఇప్పటివరకు తాను కొనుగోలు చేసిన భూమి ధరణిలో ఎక్కించకపోవడంతో పాస్ బుక్కులు రాలేదు. కాగా తమ పేరు మీదన ఉన్న భూమిని సింగిరెడ్డి మహిపాల్ రెడ్డి అనే వ్యక్తికి రికార్డు మార్చి, పట్టా చేశారని ఆరోపించారు. ఈ విషయాన్ని అధికారులు, కలెక్టర్ కు విన్నవించినప్పటికీ, న్యాయం జరగకపోవడంతో మనస్థాపానికి గురై భువనగిరి కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి జరుగుతున్న సమయంలో తన ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిరసన వ్యక్తం చేశాడు. దీంతో





వెంటనే పోలీసులు స్పందించి, అతన్ని సముదాయించారు. ఏం జరిగిందని కలెక్టర్ విషయం ఆరా తీశారు. అప్పుడు విషయమంతా చెప్పి, నాకు అన్యాయం జరిగిందని వాపోయాడు. నా ప్రమేయం లేకుండా ఇతరుల పేరు మీద తమ భూమిని ఎలా రిజిస్టర్ చేస్తారని అధికారులను నిలదీశారు. ఇకనైనా అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరారు.

# ఎమ్మెల్యే పల్లాను కలిసిన నాయకులు

పెద్దవూర :అమృత్ తెలంగాణ: ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని బీఆర్ఎస్ మండల నాయకులు హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిశారు. ఆయనను కలిసిన వారిలో రమావత్ రవి నాయక్, బాణావత్ వంశీ నాయక్, రమావత్ రమేష్ నాయక్, సందీప్ నాయక్, రమావత్ మునిలాల్ నాయక్,బాణావత్ పవన్ నాయక్ ఉన్నారు. ఈ క్రమంలో ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.



# హీరోయిన్ చెల్లి.. మళ్ళీ హీటెక్కించిందిగా.



నేహా శర్మ చెల్లెలిగా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఐషా, తన అందం, ఫిట్నెస్, ఫ్యాషన్ స్టైల్తో యూత్లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. బాలీవుడ్ ముద్దుగుమ్మ ఐషా శర్మ తన గ్లామర్ డోస్తో మళ్లీ ట్రెండ్లోకి వచ్చేసింది. నేహా శర్మ చెల్లెలిగా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఐషా, తన అందం, ఫిట్నెస్, ఫ్యాషన్ స్టైల్తో యూత్లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. మోడలింగ్ రంగం నుంచి వచ్చిన ఆమె, తన గ్లామర్ లుక్తో సినీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. బాలీవుడ్లో 'సత్యమేవ జయతే' చిత్రంతో హీరోయిన్గా మారిన ఐషా,

# శివ కార్తికేయన్ ఈ రేంజ్ కు వస్తాడనుకోలేదు: రెజీనా


ఎస్ఎంఎస్(శివ మనసులో శృతి) సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన రెజీనా కస్సాండ్రా మొదటి సినిమాతో మంచి నటనతో అందరినీ ఆకట్టుకుంది ఎస్ఎంఎస్(శివ మనసులో శృతి) సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన రెజీనా కస్సాండ్రా మొదటి సినిమాతో మంచి నటనతో అందరినీ ఆకట్టుకుంది. అమ్మడు తర్వాత తెలుగులో పలు సినిమాలు చేసినా అవేమీ తనకు స్టార్ డమ్ ను తెచ్చిపెట్టలేకపోయాయి. రెజీనా తెలుగులో ఆఖరిగా కనిపించిన సినిమా నేనే నా. ఆ సినిమా తర్వాత రెజీనా మరో తెలుగు సినిమాలో కనిపించింది లేదు. టాలీవుడ్ లో అవకాశాలు రాకపోవడంతో అమ్మడు కోలీవుడ్కు షిఫ్ట్ అయిపోయింది. అక్కడ వరుస అవకాశాలందుకుంటూ బిజీ హీరోయిన్ గా మారిపోయింది రెజీనా. ఇదిలా ఉంటే ప్రస్తుతం రెజీనా అజిత్ తో కలిసి విడాముయార్చిలో స్క్రీన్ షేర్ చేసుకుంది అజిత్ కుమార్, త్రిష హీరో హీరోయిన్లుగా నటించిన విడాముయార్చి సినిమాలో అర్జున్ కీలక పాత్ర పోషించారు. అర్జున్కు జోడీగా రెజీనా




కనిపించనున్నట్టు తెలుస్తోంది. మాగిజ్ తిరుమేని దర్శకత్వంలో తెరకెక్కిన విడాముయార్చి ఫిబ్రవరి 6న ప్రేక్షకుల ముందుకు రానుండగా ఆ చిత్ర ప్రమోషన్స్ లో రెజీనా చాలా చురుగ్గా పాల్గొంటుంది. ఈ నేపథ్యంలో రెజీనా తాజాగా ఓ ఇంటర్వ్యూలో కోలీవుడ్ స్టార్ హీరో శివ కార్తికేయన్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. శివ కార్తికేయన్ ఇంత పెద్ద హీరో అవుతాడని తాను అసలు అనుకోలేదని, తాను, శివ కలిసి కేడి బిల్లా కిల్లాడీ రంగా సినిమా చేసినట్టు, ఆ సినిమా రిలీజై 12 ఏళ్లవుతుందని రెజీనా ఈ సందర్భంగా చెప్పుకొచ్చింది. శివ కార్తికేయన్ ఆ సినిమా టైమ్ లో ఎలా ఉన్నారో ఇప్పటికీ అలానే ఉన్నారని, ఆయనలో ఎలాంటి మార్పు లేదని, అలాంటప్పుడు ఆయన ఈ స్థాయి హీరో ఎలా అయ్యాడనేది తనకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని, సినీ ఇండస్ట్రీలో అదంతా చాలా కష్టమని ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చిన శివ కార్తికేయన్ మనిషిగా మాత్రం ఏం మారలేదని ఆయన చాలా గొప్పోడని రెజీనా ఈ సందర్భంగా తెలిపింది.

# డాగ్స్తో బోల్డ్ నటి స్నేహం

సందీప్ కిషన్ జోరు చిత్రంలో నటించింది ప్రియా బెనర్జీ. ఈ చిత్రంలో రాశీ ఖన్నా నటనతో పాటు ప్రియా బెనర్జీ వేడెక్కించే గ్లామర్ షో ఆకట్టుకుంటుంది. చిత్రంలో నటించింది ప్రియా బెనర్జీ. ఈ చిత్రంలో రాశీ ఖన్నా నటనతో పాటు ప్రియా బెనర్జీ వేడెక్కించే గ్లామర్ షో ఆకట్టుకుంటుంది. బోల్డ్ అండ్ డస్కీ బ్యూటీగా పేరున్న ప్రియా బెనర్జీ 2013లో చిత్రంతో టాలీవుడ్ కి పరిచయమైంది. అడవి శేష్ నటించి స్వయంగా దర్శకత్వం వహించిన చిత్రమిది. కృష్ణ విజయ్, నారా రోహిత్ ప్రధాన పాత్రలు పోషించిన చిత్రంలోను ప్రియా బెనర్జీ నటించింది. ప్రియా అందచందాలు, గ్లామర్ డోస్ యూత్కి నచ్చినా, ఆ తర్వాత రేర్ గా ఛాన్సులొచ్చాయి. పలు తమిళ హిందీ చిత్రాల్లోను ప్రియా నటించింది. ప్రియా సోషల్ మీడియా ఫోటోలు అంతర్జాలంలో వైరల్ గా మారుతున్నాయి. ఈ బ్యూటీ డాగ్స్ తో స్నేహంగా ఉంటుంది. అందుకు సంబంధించిన కొన్ని ఫోటోలు వీడియోలను ఇన్ స్టాలో షేర్ చేయగా, అవి వైరల్ గా మారుతున్నాయి. టీజర్ ఎలా ఉందంటే? ప్రేమికుల రోజున పెళ్లి: తాజా సమాచారం మేరకు బ్యూటీ ప్రియా బెనర్జీ పెళ్లి కబురు అందింది. ప్రముఖ నటుడు ప్రతిక్ పాటిల్ బబ్బర్ – ప్రియా బెనర్జీ కొంతకాలంగా డేటింగ్ చేస్తున్నారు. ఫిబ్రవరి 14న ప్రేమికుల దినోత్సవం రోజున వివాహం చేసుకోనున్నారు. ఈ పెళ్లికి ఇరు కుటుంబ సభ్యులు, కొద్ది మంది బంధుమిత్రులు మాత్రమే హాజరవుతారు. ఈ వేడుక ముంబై– బాంద్రాలోని ప్రతీక్ ఇంట్లో జరుగుతుందని భావిస్తున్నారు. ప్రతిక్ బబ్బర్ – ప్రియా బెనర్జీ నవంబర్



2023లో నిశ్చితార్థం చేసుకున్నారు. గత సంవత్సరం ప్రేమికులు బాంబే టైమ్స్ నిర్వహించిన వాలెంటైన్స్ స్పెషల్ ఇంటర్వ్యూలో కనిపించారు. ప్రియాతో ప్రతీక్ తొలి చూపులోనే ప్రేమలో పడిపోయానని ఇంటర్వ్యూలో చెప్పాడు.






నభానటేష్ హాట్ ఇన్ పింక్

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com